# సమ సమాజ స్థాపనకు యువత పాటుపడాలి

## సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశంలో అసమానతలు లేని సమ సమాజ స్థాపనకు ముందు భాగాన నడవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ యువతకు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ గోల్కొండ చౌరస్తాలోని పార్టీ నగర కార్యాలయంలో యువ కార్యకర్తల రెండ్రోజుల శిక్షణా తరగతులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో ప్రజలను విభజించి పాలించే విధానం, మతపరమైన రాజకీయాలు కొనసాగుతున్నాయని, వాటిని అడ్డుకోవడానికి యువత ముందుకు రావాలని అన్నారు. దేశం అభివృద్ధి వైపు నడవాలంటే యువత భగత్‌సింగ్ లాంటి వీరులను ఆదర్శంగా తీసుకొని పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కుల, మత, ప్రాంత, ఆర్థిక అసమానతలు లేని సోషలిస్టు సమాజం కోసం భగత్‌సింగ్ పోరాడుతూ.. తాను నమ్మిన సిద్ధాంతం, సమ సమాజం కోసం తన 23వ ఏటనే ఉరికంబాన్ని ఎక్కారని గుర్తు చేశారు. కేంద్రంలో ప్రస్తుతం ఉన్న బీజేపీ ప్రభుత్వం తన రాజకీయ లబ్ది కోసం మతతత్వాన్ని పెంచి పోషిస్తూ ప్రజల మధ్య విభజన తెస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ పరిపాలనలో అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ శక్తుల ఆస్తులు భారీగా పెరిగాయని, శతకోటీశ్వరులు 200 మందికి చేరుకున్నారని వివరించారు. పేదలు మరింత పేదరికంలోకి నెట్టబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగం పెరిగిందన్నారు.

సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ వాగ్దానం నీటి మూటలైందని విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని ప్రయివేటుపరం చేయడం వల్ల వెనుకబడిన సామాజిక తరగతుల ప్రజలకు విద్య, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు లేకుండా పోతున్నాయన్నారు. దేశంలో మతోన్మాద దాడులు, కులోన్మాద దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ పన్నుతున్న విష వలయంలో యువత చిక్కుకోవద్దని, షహీద్ భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకుని సమసమాజం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్ మాట్లాడుతూ.. బీజేపీ, ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తుల విభజన, మతోన్మాద రాజకీయాల నుంచి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉన్నదన్నారు. భారతదేశం ఐక్యంగా ఉండాలంటే లౌకికవాదమే సరైనదన్నారు. రాజ్యాంగాన్ని, లౌకికవాదాన్ని రక్షించుకోవడానికి యువత కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ శిక్షణా తరగతులకు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కె.అశోక్‌రెడ్డి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. సీపీఐ(ఎం) నగర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.శ్రీనివాస్, ఎం శ్రీనివాసరావు, ఎం.మహేందర్, నగర కమిటీ సభ్యులు జె.కుమారస్వామి, జి.నరేష్, ఎన్.మారన్న, జి.కిరణ్, జావెద్ తదితరులు పాల్గొన్నారు.


**కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**
CanFin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS
నాంపల్లి బ్రాంచ్, చిరునామా: 5-9-100, బోయిన్ ట్రేడ్ హౌస్, పిజి రోడ్డు, నాంపల్లి, హైదరాబాద్-500001.
ఫోన్: 7625079104, 040-23233385.
Email : hyderabad@canfinhomes.com
(CIN No.: L85110KA1987PLC008699)

**స్థిరాస్తి అమ్మకపు ప్రకటన**
[proviso to rule 8 (6)]
(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద నిబంధన 8 (6) ప్రకారం, బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము కొరకు అమ్మకం ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా/చార్జ్డ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, నాంపల్లి బ్రాంచ్** వారిచే భౌతికంగా స్వాధీనత చేసుకోబడి **తేది. 26.03.2025** న "ఎక్కడ ఉన్నది అక్కడే", "అక్కడ ఏమున్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా సరే" అనే ప్రాతిపదికపై వేలం ద్వారా అమ్మకం జరుపబడును. **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారిచే **ఋణగ్రహీతలు : శ్రీ రంజిత్ రెడ్డి ముప్పా & శ్రీమతి లక్కాకుల స్వాతి వార్లను తేది. 22.02.2025** నాటికి **రూ. 35,38,124/-** (అక్షరాల ముప్పై ఐదు లక్షల ముప్పై ఎనిమిది వేల నూట ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే) వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతో సహా.

**రిజర్వు ధర రూ. 36,50,000/-** (అక్షరాల ముప్పై ఆరు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) & **ధరావత్తు రూ. 3,65,000/-** (అక్షరాల మూడు లక్షల అరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)

**స్థిరాస్తి వివరములు**
రంగారెడ్డి జిల్లా, రెవెన్యూ మండలం, హయాత్ నగర్, అన్మగల్ హయాత్ నగర్ గ్రామం, ఇన్సర్‌మేషన్ కాలనీ వద్ద గల సర్వే నెం.19 నందు విస్తీర్ణం 4963 చ॥గ॥లలోని విస్తీర్ణం 41.80 చ॥గ॥లు లేదా 34.95 చ॥మీ॥లు అవిభాజ్యమైన వాటాతో ఉన్న భూమి నందు 916.45 చ॥అ॥లు SBUA, కార్పెట్ ఏరియా 602.86 చ॥అ॥లుతో (PMAY ప్రకారం) ఉన్న మారమ్'స్ హోమ్ యొక్క రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.209 మరియు కార్ పార్కింగ్ ఏరియా 121 చ॥అ॥లుతో కలదు. **భూమి యొక్క హద్దులు : ఉత్తరం :** ఇతరుల భూమి, **దక్షిణం :** 40' అ॥ల రోడ్డు, **తూర్పు :** ఇతరుల ఓపెన్ భూమి, **పడమర :** 40' అ॥ల రోడ్డు. **ఫ్లాట్ నెం. 209 యొక్క హద్దులు : ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** టాట్ లాట్, **తూర్పు :** ఓపెన్ టు స్కై, **పడమర :** కారిడార్.

**ఋణభారములు : లేవు**

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి అధికారిక వెబ్‌సైట్ : (https://www.canfinhomes.com/SearchAuction.aspx) నందు ఇవ్వబడినవి.

తేది : 22.02.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : హైదరాబాద్ - నాంపల్లి కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

## కేంద్ర బడ్జెట్.. కార్పొరేట్ అనుకూల బడ్జెట్

### సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య

### 'కేంద్ర బడ్జెట్ - కార్మికులపై ప్రభావం'పై సెమినార్

నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికులకు వ్యతిరేకంగా, కార్పొరేట్లకు అనుకూలంగా ఉందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా సర్కిల్‌లోని సౌత్ కమలానగర్ సీఐటీయూ కార్యాలయంలో శనివారం 'కేంద్ర బడ్జెట్-కార్మికులపై ప్రభావం' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో పెట్టుబడిదారులను మరింత పెంచేలా కేంద్ర బడ్జెట్ ఉందని, కార్మికుల గురించి బడ్జెట్‌లో ఎలాంటి ప్రస్తావనా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకుని కార్మికుల కనీస వేతనం రోజుకు రూ.600 కేటాయింపులు చేయాలని సీఐటీయూగా పోరాటాలు చేస్తుంటే, కనీస వేతనం రోజుకు రూ.172 చాలని కేంద్ర ప్రభుత్వం చట్టం చేసిందంటే వారికి కార్మికుల మీద ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు. కార్మికులకు కొనుగోలు శక్తి ఉంటేనే దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటుందని చెప్పారు. ఉచిత విద్య, వైద్యం తప్పనిసరి అన్నారు.

కార్పొరేట్ విద్య, వైద్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సెమినార్‌కు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.అశోక్ అధ్యక్షత వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి జి.శ్రీనివాసులు, జె.వెంకన్న, ఐ.రాజశేఖర్, పి.గణేష్, బి.లింగస్వామి, బి.నర్సింగ్‌రావు, శ్రీనివాస్, మణికంఠ, బాలరాజ్, నసింహ, సంతోష్, శ్రీనివాస్ నాయక్, ఆర్.శ్రీనివాస్, వివిధ పరిశ్రమల కార్మికులు పాల్గొన్నారు.

## పాలమూరుకు ఏం చేశారని రేవంత్ రెడ్డిని కాపాడాలి

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పాలమూరు బిడ్డ గనుక తనను కాపాడుకోవాలని ఆ జిల్లా ప్రజలను సీఎం రేవంత్ రెడ్డి కోరడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తప్పుపట్టారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. పాలమూరు బిడ్డలకు రైతుబంధు, రైతు భరోసా ఇవ్వనందుకా?, రూ.1,200 కోట్లతో పూర్తి చేసే అవకాశమున్న పాలమూరు - రంగారెడ్డి పథకాన్ని 10 నెలలుగా పట్టించుకోనందుకా? కండ్ల ముందు ప్రాజెక్టు కనిపిస్తున్నా కేసీఆర్ ఏమీ చేయలేదని అంటున్నందుకా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌పై దూషణలతో మహబూబ్‌నగర్ ప్రజలకు ఏమైనా ప్రయోజనం కలుగుతుందా? అని ఆయన ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడును వ్యతిరేకిస్తూ ఆరుగురు టీఆర్ఎస్ మంత్రులు మంత్రివర్గం నుంచి బయటికి వస్తే కాంగ్రెస్ మంత్రులు నీళ్ల తరలింపునకు హారతి పట్టారని నిరంజన్ రెడ్డి గుర్తుచేశారు. జగన్ కడుతున్న అక్రమ ప్రాజెక్టులపై గ్రీన్ ట్రిబ్యునల్‌లో స్టే తెచ్చింది కేసీఆర్ కాదా? ప్రాజెక్టులు ఆపాలని పీఎం మోడీకి కేసీఆర్ లేఖ రాసింది నిజం కాదా? అని నిలదీశారు. సీఎంగా వచ్చిన అవకాశాన్ని రేవంత్ రెడ్డి దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు.

## కేసీఆర్ వల్లే రివర్స్ మైగ్రేషన్

### డాక్టర్ మెతుకు ఆనంద్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ సీఎం కేసీఆర్ వల్లే మహబూబ్‌నగర్ జిల్లాలో రివర్స్ మైగ్రేషన్ సాధ్యమైందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేతలు శుభప్రద్ పటేల్, పల్లె రవికుమార్, కిషోర్ గౌడ్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మహబూబ్‌నగర్ వలసలకు కాంగ్రెస్ ప్రభుత్వాలే కారణమని విమర్శించారు. ఉద్యోగాల కల్పనపై రేవంత్ రెడ్డి అబద్ధాలాడుతున్నారని ఆరోపించారు. పెన్షన్లు రూ.4 వేలకు పెంచిన చోట, రుణమాఫీ వంద శాతం అయిన గ్రామాల్లో, కళ్యాణలక్ష్మికి అదనంగా తులం బంగారం ఇచ్చిన చోట, రైతు భరోసా ఇచ్చిన గ్రామాల్లోనే కాంగ్రెస్ పోటీ చేయాలని ఆనంద్ సవాల్ విసిరారు. ఐదేండ్లు సమయముందని చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఎందుకు చెప్పారని ప్రశ్నించారు.

## దళితుడిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సంగారెడ్డి జిల్లాలో చింతకాయలు తెంపాడనే కారణంతో దళితుడిని దూషించి, దాడి చేసిన పెత్తందారులను కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం( కేవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పిప్పడపల్లి గ్రామంలో ఎస్సీ కులానికి చెందిన మామిడ్గి సుమన్ చింత చెట్టు ఎక్కి చింతకాయ తెంపాడనే కారణంతో కులం పేరుతో దూషిస్తూ దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## గ్యారెంటీలతో ప్రజలకు కాంగ్రెస్ సర్కారు మోసం

● చిత్తశుద్ధి ఉంటే కులగణన సర్వేను పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలి ● రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గ్యారెంటీల పేరుతో తెలంగాణ, కర్నాటక, హిమాచల్ ప్రదేశ్ ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బీసీ కులగణన సర్వేను పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో కాంగ్రెస్ మూడు సార్లు డకౌట్ అయిందనీ, క్రికెట్‌లో అలాగైతే పక్కనపెట్టేస్తారని అన్నారు. పాలన విషయంలో చేతకాక వాళ్ళలోనే ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతయ్యిందనీ, కనీసం అభ్యర్థుల ను కూడా పెట్టే పరిస్థితి లేదని దెప్పిపొడిచారు. కాంగ్రెస్ పార్టీ దిక్కులేక అరువుతెచ్చుకుని అభ్యర్థుల ను బరిలోకి దింపిందని విమర్శించా రు. కేసీఆర్ పంథాలోనే రేవంత్ వెళ్తున్నారన్నారు. ఉద్యోగులకు ఐదు డీఏలను రేవంత్ బాకీపడ్డారని తెలిపారు. ఉద్యోగ విరమణ చేసిన టీచర్లు రిటైర్డ్ బెనిఫిట్స్ కోసం కోర్టు మెట్లెక్కాల్సిన దుస్థితి రాష్ట్రంలో నెలకొందని విమర్శించారు. బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే రేవంత్ ను ప్రశ్నించి సమస్యలు పరిష్కరిస్తారన్నా రు. స్థానిక సంస్థలను ఎదుర్కోవడం చేతగాక సర్వే పేరిట వాయిదా వేయా లని రాష్ట్ర సర్కారు చూస్తున్నదని విమర్శించారు. గుజరాత్‌లో కాంగ్రెస్ హయాంలోనే ముస్లింలను బీసీ జాబితాలో చేర్చారని తెలిపారు. 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు ఇచ్చి బీసీలకు 32 శాతం మాత్రమే ఇస్తారా? అని ప్రశ్నించారు. మైనార్టీ పేరిట అన్ని సీట్లు ముస్లింలే తీసుకుం టున్నారు కదా? వాళ్లకు మళ్లీ బీసీ కోటా ఎందుకు అని అడిగారు. అశోక్‌నగం కు రాహుల్‌గాంధీ వచ్చి ముక్కునేలకు రాసి ఓట్లు అడగాలన్నా రు. లక్షల మంది గ్రాడ్యుయేట్లు ఫీజు రీయింబర్స్మెంట్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టదా? అని ప్రశ్నించారు.

## వేసవిలో తాగునీటిపై అప్రమత్తంగా ఉండాలి

### ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలి | అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యపై రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సమీక్ష చేశారు. శనివారం సచివాలయంలో అధికారులతో భేటీ అయ్యారు. గ్రామాల్లో సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని అధికారులు మంత్రికి వివరించారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటలకు జిల్లా అధికారులతో సమీక్షలు నిర్వహించి తాగునీటి సమస్యలు లేకుండా చూస్తున్నామని అధికారులు మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వేసవిలో ఎలాంటి తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకుంటూ, సరఫరాలో లోపాలు తలెత్తకుండా చూడాలని చెప్పారు. పంప్‌హౌస్ మోటార్లలో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. ఈఎన్సీ నుంచి గ్రామ స్థాయి వరకు మిషన్ భగీరథ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎక్కడైనా సాంకేతిక సమస్యలు తలెత్తినా తక్షణం పరిష్కరించాలని ఆదేశించారు. ఒకవేళ ఏవైనా ఇబ్బందులు వస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. రిజర్వాయర్లలో తగినంత నీటి నిల్వలున్నాయని అడిగారు. తాగునీటి అవసరాలు తీర్చేందుకు అవసరమైతే జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక ఫండ్ కేటాయించే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ఈ సమీక్షలో మిషన్ భగీరథ ఇంజినీర్ ఇన్ చీఫ్ కృపాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


**HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD**
L.G.A. No: 14 OF 2024

Between:
**Dr. Zaffer Shah Nawaz** ...Petitioner/Appellant.
And
**D. Arun** ...Respondent/Respondent.
To
**R1, Mr. D. Arun,** aged 64 years, occ. business, permanent R/o Dubai, U.A.E. and presently R/o Plot No: I 74/A/A, Venkateshwara Co-op. House Building Society for A.P. Legislators Ltd. Road No: 12, Banjara Hills, Hyderabad.

That the above Land Grabbing Appeal is filed against the judgment and decree dated: 22-04-2024 in LGOP 763 of 2017 passed by the X Addl. Chief Judge, City Civil Courts at Hyderabad. That personal Notice was issued to the aforesaid respondent, by R.P.A.D and the same was retuned with the endorsement "Not Claimed". The Hon'ble High Court vide Order dated: 11-02-2025 permitted the Petitioner to take out notice by way of substituted service. The aforesaid Land Grabbing Appeal is posted on **11-03-2025** and you may enter your appearance either in person or through your counsel on **11-03-2025** as otherwise the said appeal would be decided on merits setting you exparte.

//TAKE NOTICE ACCORDINGLY//
Sd/-
**M.P. ABUL FATAH KHAN, Advocate,**
1-8-348, Century Gardens, beside Chiraan Fort Club, Begumpet, Secunderabad-500 003. **Cell No: 9246377587.**

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II, IST FLOOR, TRIVENI COMPLEX AT HYDERABAD**
**S.A.No. 86 of 2017**
Between:
G.Vasanth Kumar ...APPLICANT
AND
Indiabulls Housing Finance Limited
And others ...RESPONDENT
To
Respondent No. 2. Smt. Padmasri Sudina W/o Venkateswara rao sudina, R/o A-2, H.G Resiency, Thairvilla Yousufguda Checkpost, Hyderabad-45
Respondent No. 3. Sri Venkateswara Rao Sudina, S/o Venkataraoa rao sudina R/o A-2, H.G Resiency, Thairvilla Yousufguda Checkpost, Hyderabad-45
Whereas, the applicant filed the above SA under Sec. 17 of SARFAESI Act for various reliefs made there under. You are being auction purchasers made as Respondent No.2 and 3, the case is posted to 4-3-2025 for your appearance. You shall be present on **4-3-2025 at 10.30 AM** before the Hon'ble Tribunal either in person or through an Advocate failing which the matter will be decided in your absence.
(BY ORDER OF THE HON'BLE DRT-II, HYDERABAD)
G.DINESH KUMAR
ADVOCATE
Flat No.G-3, Megasri Classic Apts Dwarakapuri Colony, Panjagutta, Hyderabad-82

**నవతెలంగాణ క్లాసిఫైడ్స్**
**TOURS**
మహా కుంభమేళా 18-02-2025 (ట్రైన్) 6 రోజులు, 15,500 మరియు ప్రయోగ్ రాజ్, అయోధ్య, కాశి, నేపాల్ 24-02-2025 స్లీపర్ బస్సు 14 రోజులు రూ॥ 39000/-
**మా టూర్**
**6304230161 / 9493652100**
**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో **"నవతెలంగాణ"** పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు, పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

తెలంగాణ ప్రభుత్వం
**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్**
గాజులరామారం సర్కిల్-26
నిట్ నెం. & తేది 20/DB/EE/GJRM/CIRCLE-26/GHMC/2024-25., తేది : 22.02.2025
పని యొక్క పేరు : సిసి రోడ్లు మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణం, అంచనా మొత్తం (రూ.లక్షలలో) : 211.50
ప్రారంభ తేది & సమయం : 25.02.2025 సా.03.00 గం., బిడ్ స్వీకరణకు చివరి తేది & సమయం : 06.03.2025 సా.03.00 గం. ఇఇ యొక్క పేరు & చిరునామా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, గాజులరామారం సర్కిల్-26, జిహెచ్ఎంసి, 9849906776.తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, గాజులరామారం సర్కిల్, జిహెచ్ఎంసి.
DIPR R.O.No.10572-PP/CL/ADVT/1/2024-25, Dt: 22.02.2025

**ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్ : 2401, జనరల్ తిమ్మయ్య రోడ్ (కంటోన్మెంట్), పూణే-411 001.
కస్టమ్మర్ ఫైనాన్స్ డివిజన్: కొత్త నం.34, జి.ఎన్.చెట్ రోడ్, టి.నగర్, చెన్నై-600 017.
రాష్ట్ర చిరునామా: ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్, 4590.15.22, జి ఫ్లోర్, పంటకాలువ రోడ్, స్టెల్లా కాలేజ్ స్టేడియం పక్కన, పటమట, విజయవాడ-520010
**స్వాధీనతా ప్రకటన**
**(సెక్యూరిటీ ఇంటెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్-8(1) ప్రకారం)**
ఏప్రిల్తే, క్రింది సంతకందారు మెసర్స్ ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్‌రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదటసదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (ఇకమీదట సదరు రూల్స్)లోని రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీతలు/హామీదారులకు డిమాండ్ నోటీసు జారీ చేయబడినది. రుణగ్రహీతలు సదరు కాలవ్యవధిలోపు తదుపరి వడ్డీతో సదరు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు రుణగ్రహీతలు/హామీదారుల పేరుకు ఎదురుగా ఈ పేర్కొన్న తేదిన సరదు రూల్స్‌లోని రూల్ 8తో చదవగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకున్నారు.
సదరు ఆస్తులతో ఏవేని లావాదేవీలతో జరుపుట అనునది మెసర్స్ ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్‌కు రుణగ్రహీతలు ఎదురుగా పేర్కొన్న మొత్తాలు మరియు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మరియు దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది. సెక్యూర్డు అసెట్స్ విమోచనానికి అందుబాటులో వున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) నియమాల ప్రకారం రుణగ్రహీతల శ్రద్ధను కోరుతున్నారు.

| క్ర. సం. | రుణగ్రహీత/హామీదారు పేరు లోన్ అగ్రిమెంట్ నెంబరు | డి మాండ్ నోటీసు తేది / స్వాధీనతా తేది | బాకీపడిన మొత్తం |
|---|---|---|---|
| 1 | 1) శ్రీ మంత్రి రాములు, ...రుణగ్రహీత 2) శ్రీమతి ఉమా రాణి మంత్రి, ...సహ-రుణగ్రహీత లోన్ అగ్రిమెంట్ నెంబరు: AHH05141M | 15.09.2023 / 17/02/2025. | రూ. 24,59,753.39/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల యాభై తొమ్మిది వేల ఏడు వందల యాభై మూడు& ముప్పై తొమ్మిది పైసలు మాత్రమే) |

స్థిరాస్తి యొక్క వివరణ: మొఫల్ కాలనీ, పాత సఫిల్‌గూడ, మల్కాజ్‌గిరి మండలం మరియు మునిసిపాలిటీ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా లోని సర్వే నెం.లు 336, 337, 338 & 343 లోని 108 చ.గ.ల విస్తీర్ణపు ఫ్లాట్ నెం.3 పార్ట్‌పైగల ఇంటి నెం.30-49/3 నార్లన్ పోర్షన్ ఆస్తి మొత్తం భాగం మరియు సరిహద్దులు: తూర్పు: 20' వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి స్థలం, ఉత్తరం: పొరుగువారి ఇంటి ఫ్లాట్ నెం.2, దక్షిణం: ఫ్లాట్ నెం.3 యొక్క దక్షిణ భాగంలో పొరుగువారి ఇల్లు. ఫర్నిచర్, ఫిక్చర్లు మరియు దానికి సంబంధించిన ఉపకరణాలతో సహా పేర్కొన్న స్థలంలో నిర్మించిన భవనంతో పాటు.
తేది: 23-02-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ తరపున

**కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**
CanFin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS
బ్రాంచి ఆఫీస్: బ్రాంచి ఆఫీస్: 1-7-96/2, 1వ అంతస్తు, మహేష్ నగర్, ఇసిఐఎల్ పోస్ట్, ఎ.ఎస్.రావు నగర్, హైదరాబాద్-500062, టి.